

సదర్ వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సదర్ వేడుకలు

● కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

బర్కత్‌పుర, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి) : యాదవుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సదర్ వేడుకలు అని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం చప్పల్‌బజార్‌లో దున్నపోతుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కిషన్‌రెడ్డి మాట్లాడుతూ యాదవ సోదరులు సదర్ వేడుకలను అత్యంత వైభవంగా దీపావళి వెళ్లిన తర్వాత జరుపుకుంటారని అన్నారు. దున్నపోతులను ఎంతో ఆకర్షణీయంగా అలంకరించి మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా యాదవులకు సదర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలిండియా చాంపియన్ అయిన దున్నపోతుకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో సి.నందకిషోర్‌యాదవ్, సి.సందీప్‌యాదవ్, లడ్డుయాదవ్ పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్

సదర్ సమ్మేళనంలో యాదవులు పాల్గొనాలి

● టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్

కవాడిగూడ, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి) : దీపావళి పండగ సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియం వద్ద నిర్వహించే సదర్ సమ్మేళనంలో యాదవులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద దీపావళి సదర్ సమ్మేళనం సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి ఏర్పా టు చేసే వేదికకు శనివారం ఆయన పూజలు నిర్వహించి మాట్లాడారు. సదర్ సమ్మేళనంలో జంట నగరాలలో ఉన్న యాదవులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తాగునీటి, సీవరేజీ పైప్‌లైన్ పనులు పూర్తిచేయాలి

● కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్



పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ పావనీ

చిక్కడపల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అరుంధతినగర్ బస్తీలో మొదలైన నూతన తాగునీటి, సీవరేజీ పైప్‌లైన్ పనులు త్వరితగతిన పూర్తిచేసి బస్తీవాసులకు అందుబాటులోకి తేవాలని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ. పావనీవినయ్‌కుమార్ వాటర్‌వర్క్స్ అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. పండుగల నేపథ్యంలో బస్తీలో ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభం కావడంతో శనివారం ఆమె వాటర్‌వర్క్స్ డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్‌తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానిక బస్తీవాసుల విజ్ఞప్తి మేరకు వినాయకచవితి, దేవీనవరాత్రి ఉత్సవాల సందర్భంగా పనులు ఆపివేయించగా తిరిగి ఇప్పుడు ప్రారంభించారన్నారు. ఈ పనుల పర్యవేక్షణలో బీజేపీ నేతలు వినయ్‌కుమార్, నవీన్‌కుమార్, ఉమేష్, ఆనంద్‌రావు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ యూనిట్ ప్రారంభం

రాంనగర్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి) : నగరంలోని విద్యానగర్‌లో గల వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ యూనిట్ శనివారం ప్రారంభమైంది. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రభు, లెఫ్టినెంటల్ కల్నాల్ ఎం.జి.రెడ్డి, హానరరీ లెఫ్టినెంట్ కల్నల్ ఎం.ఎం.కిషోర్‌సింగ్, నయాబ్ సుబేదార్, సీ.హెచ్.వెంకటేష్, ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ డి.ఎస్.ఆర్.రాజేంద్రసింగ్, ప్రొఫెసర్ బాలభాస్కర్ పాల్గొని యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ లావణ్య పాల్గొన్నారు.



ఇంద్రసేనారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మహేష్‌కుమార్‌గౌడ్, హరినాథ్‌రెడ్డి

ఇంద్రసేనారెడ్డికి ఘన నివాళి

నల్లకుంట, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి) : మాజీ ఎమ్మెల్సీ ఎస్.ఇంద్రసేనారెడ్డి ప్రథమ వర్ధంతి శనివారం నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లోని గాంధీ సెంటనరీ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎస్.పద్మారెడ్డి, ప్లానింగ్ కమిషన్ చైర్మన్ చిన్నారెడ్డి, స్పోర్ట్స్ అడ్వైజర్ జితేందర్‌రెడ్డి, ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు రుద్రరాజు, జస్టిస్ గోపాల్‌రెడ్డి, ఎం.ఎ.ఖాన్, కే.కేశవరావు, ప్రొఫెసర్ ఎం.కోదండరాం తదితరులు హాజరై ఎస్.ఇంద్రసేనారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యశోద ఆస్పత్రి ఆర్థోపెడిక్ డాక్టర్ ఎడ్ల దీప్తి నరేందర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి కుటుంబ సభ్యులు ఎస్.హరినాథ్‌రెడ్డి, బి.దివాకర్‌రెడ్డి, డాక్టర్ ఎస్.వెంకటప్రసాద్‌రెడ్డి, రోహిత్‌రెడ్డి, నందుకుమార్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె.గోవర్థన్‌రెడ్డి, ఎడ్ల నరేందర్‌రెడ్డి, మధు, సీ.హెచ్.మురళీకృష్ణ, యాదగిరి పాల్గొని నివాళులర్పించారు.



నగర పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సజ్జనార్‌ను పూలబొకేతో సత్కరిస్తున్న సెంట్రల్ పీస్ కమిటీ ఈస్ట్‌జోన్ అధ్యక్షుడు ఎస్.నారాయణరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.శరత్ శ్యామ్, మున్నానాయక్ తదితరులు - బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి



గోల్నాక డివిజన్ జిందాతిలిస్మాత్‌రోడ్డులో శనివారం సీవరేజీ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు - గోల్నాక, ఆంధ్రజ్యోతి



దీపావళి పండగను పురస్కరించుకుని నిరుపేదలను ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలని భారత్ సేవాశ్రమం హైదరాబాద్ కార్యదర్శి వెంకటేశ్వరానంద పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇందిరాపార్కులో పనిచేసే స్వీపర్లు, కార్మికులకు భారత్ సేవాశ్రమం ఆధ్వర్యంలో ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. - కవాడిగూడ, ఆంధ్రజ్యోతి



అంబర్‌పేటలో బంద్‌లో డప్పు వాయిస్తున్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు తదితరులు



అంబర్‌పేట అఖిలపక్షం ఆధ్వర్యంలో ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, డాక్టర్ సి.రోహిణ్‌రెడ్డి



ముషీరాబాద్ బస్ డిపో వద్ద ధర్నాలో పాల్గొన్న మంత్రి వాకాటి శ్రీహరి, రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ తదితరులు



ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో నిరసన తెలియజేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



అంబర్‌పేటలో బంద్‌లో పాల్గొన్న బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు బి.పద్మావెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్ గౌడ్, దూసరి లావణ్య తదితరులు



నారాయణగూడలో బంద్‌లో పాల్గొన్న తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం.కోదండరాం, జశ్వంత్, మెరుగు శ్రీనివాస్ తదితరులు



బాగ్‌లింగంపల్లిలో బంద్‌లో పాల్గొన్న తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నాయకులు ఆశయ్య, అబ్బాస్



అంబర్‌పేట ఆలీకేఫ్ వద్ద బంద్‌లో పాల్గొన్న తెలంగాణ మాదిగ సంఘాల జేఏసీ కన్వీనర్ పి.గెల్వయ్య, వినోద్‌కుమార్, కాశన్న



అంబేద్కర్ విగ్రహం వద్ద పాల్గొన్న తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు సుదమల్ల వెంకటస్వామి

బీసీ బంద్ ప్రశాంతం

బంద్‌లో పాల్గొన్న కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ, వామపక్ష పార్టీలు, బీసీ, కుల సంఘాల నేతలు



అంబర్‌పేటలో బంద్‌లో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ తదితరులు



భోలక్‌పూర్‌లో షాపులను మూసివేయిస్తున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బింగి నవీన్, పి.శ్రీధర్‌చారి, శివముదిరాజ్



ఇందిరాపార్కు వద్ద బంద్‌లో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్‌కుమార్‌గౌడ్, నగర అధ్యక్ష కార్యదర్శులు సాయిబాబా, కిషోర్, బాల్‌రాజ్‌గౌడ్



ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో బంద్‌లో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకుడు వి.సుధాకర్‌గుప్తా, డి.రవియాదవ్, వల్లాల శ్రీనివాస్‌యాదవ్



విద్యానగర్‌లో బంద్‌లో పాల్గొన్న తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్, టి.రాజ్‌కుమార్ తదితరులు



ముషీరాబాద్ నుంచి బీఆర్‌ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహాతో ర్యాలీగా తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ నేతలు



ఇందిరాపార్కు వద్ద బంద్‌లో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, బీసీ సంఘం నేతలు



బంద్‌లో పాల్గొన్న బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు పావని నాగరాజు, బొంగు ప్రసాద్, భూపాల్



చిక్కడపల్లిలో షాపులను మూసివేయిస్తున్న మహేంద్ర మేదర సంఘం జంటనగరాల అధ్యక్షుడు రేషం మల్లేష్, నాయకులు గురుమూర్తి, రామ్‌కుమార్

జోన్‌బృందం : స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కల్పనపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపు మేరకు ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాలలో శనివారం తెల్లవారుజాము నుంచి బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈబంద్‌లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ, టీడీపీ, వామపక్ష పార్టీలు, ప్రజా, కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ముషీరాబాద్ డిపో వద్ద ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వాకాటి శ్రీహరి, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, మాజీ కార్పొరేటర్ వాజీద్ హుస్సేన్, ముషీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అతినగరం సుదేష్, పాశం అనిల్‌కుమార్‌యాదవ్, రమేష్ గౌడ్, ఆనంద్‌ముదిరాజ్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, నాయకుడు జైసింహ, నగర నాయకులు వి.సుధాకర్‌గుప్తా, ముచ్చకుర్తి ప్రభాకర్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు. టీడీపీ నగర కమిటీ అధ్యక్షుడు పి.సాయిబాబా ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద జరిగిన ధర్నాలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎం.అరవింద్‌కుమార్‌గౌడ్, నగర ప్రధాన కార్యదర్శులు నల్లెల కిషోర్, పి.బాల్‌రాజ్‌గౌడ్, ఎం.కె.బోస్ తదితరులు పాల్గొన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో అఖిలపక్ష ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, నాయకులు డాక్టర్ సి.రోహిణ్‌రెడ్డి, దిడ్డి రాంబాబు, తొలుపునూరి కృష్ణగౌడ్, కే.పీ.మురళీకృష్ణ, గడ్డం శ్రీధర్‌గౌడ్, బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు బి.పద్మావెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్‌గౌడ్, దూసరి లావణ్య, పులి జగన్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో నల్లకుంటలో బైక్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యానగర్‌లో బైక్‌ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో బీసీ నాయకులు రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో బీఆర్‌ఎస్ నిరసన

చిక్కడపల్లి : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాలు పిలుపునిచ్చిన మేరకు రాష్ట్ర బంద్‌కు బీఆర్‌ఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీఆర్‌ఎస్ నేతలు శనివారం తెలంగాణ భవన్ నుంచి బయలుదేరి వచ్చి ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో బైఠాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేశారు. మాపార్టీ పరంగా సంపూర్ణ మద్దతు ఇచ్చాం. ఆ తర్వాత గవర్నర్‌కు పంపారు. ఆ తర్వాత ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు పంపారు. ఆ తర్వాత జీవో తీశారు. బీసీ రిజర్వేషన్లు చేసే ఉద్దేశం లేక కాంగ్రెస్ వారు నాటకాలు ఆడుతున్నారని, బీసీ సమాజాన్ని మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ల విషయంలో మోసం చేయవద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ నిరసన ప్రదర్శనలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, చింతా ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, చందర్, బడుగుల లింగయ్యయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నిరసన

బీసీ రిజర్వేషన్లు 42శాతం సాధన కోసం బీసీ సంఘాలు పిలుపు మేరకు చేపట్టిన తెలంగాణ బంద్‌కు బీజేపీ సంపూర్ణంగా మద్దతు తెలిపింది. బీజేపీ, ఆ పార్టీ ఓబీసీ మోర్చా ముషీరాబాద్ నియోజకవర్గం ఆధ్వర్యంలో శనివారం ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో రాస్తారాకో నిర్వహించి తెరిచిన వ్యాపార, వాణిజ్య సంస్థలను మూసివేయించారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్‌కుమార్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు అమలు కావని స్వయంగా అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నీ తెలిసి కూడా బీసీలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు మద్దూరి శివాజీ, పూస రాజు, రమేష్ నవీన్‌కుమార్, బద్రినారాయణ, రత్నసాయిచంద్, ఆనంద్‌రావు పాల్గొన్నారు.

థియేటర్లు, వ్యాపార, వాణిజ్యసంస్థలు మూసివేత

చిక్కడపల్లిలో థియేటర్లు, వ్యాపార, వాణిజ్యసంస్థలను మధ్యాహ్నం వరకు మూసి ఉంచారు. బీఆర్‌ఎస్, బీజేపీ నేతలు చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్‌రోడ్డు, జవహర్‌నగర్, అశోక్‌నగర్, గాంధీనగర్, గోల్కొండ చౌరస్తా ప్రాంతాల్లో తెరిచి ఉన్న దుకాణాలను మూసివేయించారు. టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ. కోదండరామ్, ముషీరాబాద్, గాంధీనగర్ కన్వీనర్లు మెరుగు శ్రీనివాస్‌యాదవ్, గుండెల్లి రవీందర్‌యాదవ్ పాల్గొన్నారు.



ముషీరాబాద్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ ముషీరాబాద్, భోలక్‌పూర్ డివిజన్ల అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, వై.శ్రీనివాస్‌రావు



ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దీన్‌దయాల్‌రెడ్డి, బల్ల ప్రశాంత్ తదితరులు



నల్లకుంటలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



అంబర్‌పేట ఆలీకేఫ్ చౌరస్తాలో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పాల్గొన్న నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత తదితరులు

వివాహపూర్వ కౌన్సెలింగ్ కేంద్రాల ఏర్పాటు నిర్ణయంపై హర్షం

చిక్కడపల్లి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని యువతలో అవగాహన పెంచి కుటుంబాల్లో స్థిరత్వం తీసుకురావాలనే ఉన్నత దృష్టితో వివాహ పూర్వ కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలనే నిర్ణయించినందుకు మహిళాశిశు సంక్షేమ మంత్రి సీతక్కకు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా. హిప్నో పద్మాకమలాకర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ ఆఫ్ ఇండియా, లయన్స్‌క్లబ్ 320ఎ ఆధ్వర్యంలో శనివారం అశోక్‌నగర్‌లోని హిప్నో కమలాకర్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్‌లో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పద్మాకమలాకర్ మాట్లాడుతూ మంత్రి నిర్ణయం సమాజానికి ఎంతో అవసరమైందన్నారు. ఈ కేంద్రాల ద్వారా పెళ్లికి ముందే యువతకు మానసిక, భావోద్వేగ, సామాజిక అవగాహన కలగడం వల్ల అనవసర విభేదాలు తగ్గి సుదీర్ఘమైన సంతోషకరమైన దాంపత్యజీవితాన్ని ప్రారంభిస్తారన్నారు. సమావేశంలో అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సాగర్ల రఘు, కార్యదర్శి డా. పి. రమేష్‌కుమార్, డా. క్యారోలిన్, అన్నమయ్య జిల్లా అధ్యక్షురాలు షాహినా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డా. హిప్నోపద్మాకమలాకర్

రైలుకింద పడి మేస్త్రీ ఆత్మహత్య


బర్కత్‌పుర, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి) : రైలు కిందపడి మేస్త్రీ ఆత్మహత్య చేసుకున్నాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగ్‌లో నివాసం ఉంటున్న మనోజ్‌నాయక్(28)మేస్త్రీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఉందానగర్ రైల్వేస్టేషన్ సమీపంలో రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మరో సంఘటనలో 40ఏళ్ల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టింది. ఈ రెండు సంఘటనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

జైలుశిక్ష, జరిమానా

చిక్కడపల్లి అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): మద్యం సేవించి వాహనాన్ని నడిపిన వారికి జడ్జి జైలుశిక్ష, జరిమానా విధించారు. చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏడుకొండలు తెలిపిన వివరాల ప్రకారం.. స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాన్ని నడిపిన 48 మందిని నాంపల్లి కోర్టులో శనివారం హాజరుపరిచారు. వారిలో 38 మందికి ఫైన్ విధించారు. ఇద్దరికి మూడు రోజుల జైలు, జరిమానా విధించారు. ఇద్దరికి ఆరు రోజుల జైలు, జరిమానా, ఇద్దరికి 11రోజుల జైలుశిక్ష విధించారు. కాగా వారి నుంచి మొత్తం 1,28,300 రూపాయల జరిమానా కట్టించడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ ఏడుకొండలు వివరించారు.

ఎంబీఏ విద్యార్థులకు ఓరియంటేషన్ సదస్సు

రాంనగర్ : ఎంబీఏ చదివిన విద్యార్థులకు మేనేజ్‌మెంట్ టెక్నాలజీ, పరిశ్రమ రంగాల్లో మంచి అవకాశాలు ఉంటాయని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని పలువురు ప్రముఖులు సూచించారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఎంబీఏ నూతన విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమం, కజకిస్తాన్‌కు చెందిన నార్జోస్ యూనివర్సిటీతో ఎంవోయూ ఒప్పందం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ అంజన్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల సీఈవో లింబాద్రీ, విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ సరోజ, ప్రొఫెసర్ శ్రీరాములు మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ విద్యా సంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.



ఎంవోయూ ఒప్పందం కుదుర్చుకుంటున్న డాక్టర్ సరోజ, సీఈవో లింబాద్రీ

పాట అంటే ప్రతీ ఒక్కరికి అభిమానమే

చిక్కడపల్లి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): మనసుకు తాకే పాట అంటే ప్రతీ ఒక్కరికి అభిమానమేనని భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. మల్లెల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి త్యాగరాయగానసభలో ఏనుగు నరసింహారెడ్డికి, ప్రముఖ గాయకుడు ప్రసాద్ కొమ్మరాజుకు ఆత్మీయసత్కారం జరిగింది. నరసింహారెడ్డి మాట్లాడుతూ సత్కారం కన్నా నేను రాసిన కవితలు వేదికపై ఎవరైనా ప్రస్తావన చేస్తే అదే నాకు గొప్ప సన్మానం అన్నారు. సత్కారం చేసిన గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి ప్రపంచ తెలుగు మహాసభలు విజయవంతం కావడంలో నరసింహారెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, వినోద్, కమలా శాస్త్రి, శరత్‌కృష్ణ, కల్యాణి, నాగభూషణం, కృష్ణమోహన్, పద్మ, అనురాధ, జ్యోతి, అపర్ణ, శ్రీదేవి, సంస్థ అధ్యక్షురాలు మల్లెల వసుంధర పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

● మంత్రి వాకాటి శ్రీహరి



మాట్లాడుతున్న మంత్రి వాకాటి శ్రీహరి, పక్కన ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్

రాంనగర్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం పంపిన 42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి డిమాండ్ చేశారు. బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు శనివారం రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ ఆర్టీసీ డిపో వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకులందరూ రోడ్డుపైకి వచ్చి బంద్‌లో పాల్గొన్నారని అన్నారు. మంత్రివర్గం బంద్‌లో పాల్గొనడం జరిగిందన్నారు. బీసీ డిమాండ్లపై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ సమావేశం ఏర్పాటు చేసి ఆమోదింపచేయాలన్నారు. ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి బీసీల్లో మంచిపేరు వస్తుందనే దుర్బుద్ధితోనే బిల్లు అమలు కాకుండా బీజేపీ కుట్ర చేస్తుందని ఆరోపించారు.